ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 20.05.2025 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. వక్ఫ్ సవరణ చట్టం 2025 రాజ్యాంగ చెల్లుబాటును సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లను సుప్రీంకోర్టు ఈరోజు విచారిస్తుంది.

2. ఆపరేషన్ సిందూర్ పై దౌత్యపరమైన చర్చలకు ముందు - విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ - ఈరోజు పార్లమెంట్ సభ్యుల ప్రతినిధి బృందానికి వివరిస్తారు.

3. ప్రస్తుత కాలంలో ప్రపంచం ఎదుర్కొంటున్న సవాళ్లలో ఇంధన భద్రత ఒక ముఖ్యమైన అంశమని - కేంద్ర విద్యుత్ శాఖ మంత్రి మనోహర్ లాల్ అన్నారు.

4. దేశ వ్యాప్తంగా 103 అమృత్ భారత్ రైల్వే స్టేషన్ల ప్రారంభోత్సవంలో భాగంగా - పునరుద్ధరించిన బేగంపేట్ తో సహా కరీంనగర్, వరంగల్ రైల్వే స్టేషన్ల ను - ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఎల్లుండి వర్చువల్ గా ప్రారంభిస్తారు.

**SC - WAQF PLEAS**

వక్ఫ్ సవరణ చట్టం 2025 రాజ్యాంగ చెల్లుబాటును సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లను సుప్రీంకోర్టు ఈరోజు విచారిస్తుంది. ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవాయ్, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మసిహ్ లతో కూడిన ధర్మాసనం గతంలో విచారణను మే 15 నుండి మే 20 అంటే ఈ రోజుకు వాయిదా వేసింది. కోర్టులు వక్ఫ్ గా ప్రకటించిన ఆస్థులలో మూడు కీలక అంశాలపై కోర్టు మధ్యంతర ఆదేశాలను పరిశీలిస్తుందని భావిస్తున్నారు. గత విచారణ సందర్భంగా 2025

సవరణలను ప్రత్యేకంగా లక్ష్యంగా చేసుకున్న పిటిషన్లలో 1995 నాటి అసలు వక్ఫ్ చట్టానికి కోర్టు - సవాళ్లను స్వీకరించదని ప్రధాన న్యాయమూర్తి స్పష్టం చేశారు.

**NSD**

**MISRI-DELEGATION**

ఆపరేషన్ సిందూర్ పై దౌత్యపరమైన చర్చలకు ముందు విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ ఈరోజు పార్లమెంట్ సభ్యుల ప్రతినిధి బృందానికి వివరిస్తారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత పాకిస్తాన్ ప్రయోజిత ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారతదేశ ధృఢ వైఖరిని తెలియజెప్పేందుకు వివిధ దేశాలకు బహుళ పార్టీ ప్రతినిధులను పంపిస్తామని ప్రభుత్వం గతంలో ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈనెల చివరలో ఏడు ప్రతినిధి బృందాలు ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి సభ్యులతో సహా కీలక భాగస్వామ్య దేశాలను సందర్శిస్తాయి.  ఈ ప్రతినిధుల బృందంలో వివిధ రాజకీయ పార్టీల పార్లమెంట్ సభ్యులు, దౌత్యవేత్తలు, రాజకీయ ప్రముఖులు ఉంటారు. ప్రతినిధి బృందాలకు కాంగ్రెస ఎంపి శశీథరూర్, బిజెపి ఎంపి రవిశంకర్ ప్రసాద్, జేడియా ఎంపి సంజయ్ కుమార్ ఝా, బిజెపి ఎంపి బైజయంత్ పాండా, డిఎంకె ఎంపి కణిమోలి కరుణానిధి, ఎన్సీపి ఎంపి సుప్రియా సూలే, శివసేన ఎంపి శ్రీకాంత్ ఎక్ నాథ్ షిండే నాయకత్వం వహిస్తారు.

**NSD**

**PIYUSH GOYAL-US**

భారత్, అమెరికా ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం మొదటి దశను వేగవంతం చేసేందుకు అమెరికా మంత్రి హోవార్డ్ విలియం లుట్నిక్ తో చర్చలు జరిపినట్టు - కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ చెప్పారు. ఈ ఏడాది అక్టోబర్ నాటికి వాణిజ్య ఒప్పందం మొదటి దశను ఖరారు చేయడానికి ముందు – మధ్యంతర వాణిజ్య అవకాశాన్ని రెండు దేశాలు అన్వేషిస్తున్న నేపథ్యంలో ఈ చర్చలు జరిగాయి. ఈనెల 17 నుండి అమెరికా మంత్రులతో జరుగుతున్న చర్చల బృందానికి పీయూష్ గోయల్ నేతృత్వం వహిస్తున్నారు.

**NSD**

## SHIVRAJ ICAR CONFERENCE

కేంద్ర వ్యవసాయ సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఈరోజు న్యూఢిల్లీలో వ్యవసాయ విశ్వవిద్యాలయాల వైస్-ఛాన్సలర్లు , భారత వ్యవసాయ పరిశోధనా మండలి - ఐసీఏఆర్ సంస్థల డైరెక్టర్ల వార్షిక సమావేశాన్ని ప్రారంభిస్తారు. ఈ సదస్సు 2047లో విక్షిత్ భారత్ కోసం వ్యవసాయ పరిశోధన, విద్య, విస్తరణను రూపొందించడం' అనే ఇతివృత్తంతో జరుగుతుంది. ఈ కార్యక్రమంలో మన దేశ దీర్ఘకాలిక అభివృద్ధి కోసం జాతీయ వ్యవసాయ పరిశోధన వ్యవస్థ (NARS)ను పునర్ నిర్వచించడంపై జరిగే ఉన్నత స్థాయి సంఘం సమావేశానికి కూడా చౌహాన్ అధ్యక్షత వహిస్తారు. ఈ కార్యక్రమం లో కీలక విధాన నిర్ణేతలు , మేధావులు, విద్యా నిపుణులు దేశ వ్యవసాయ ఆవిష్కరణ పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేయడానికి అవసరమైన వ్యూహాత్మక సంస్కరణలపై చర్చించను న్నారని వ్యవసాయం, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలియజేసింది . మత్స్య , పశుసంవర్ధక, పాడిపరిశ్రమ శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ , వ్యవసాయ శాఖ సహాయ మంత్రి భగీరథ్ చౌదరి కూడా ఈ కార్యక్రమంలో పాల్గొంటారు.

**NSD**

## BREAK

ఆకాశవాణి వార్తలు వింటున్నారు. మరిన్ని updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ air news_hyd ను ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel ను సబ్ స్క్రైబ్ చేయండి.

**FUR REV: MANOHAR LAL-BRICS**

ప్రస్తుత కాలంలో ప్రపంచం ఎదుర్కొంటున్న సవాళ్లలో ఇంధన భద్రత ఒక ముఖ్యమైన అంశమని కేంద్ర విద్యుత్ శాఖ మంత్రి మనోహర్ లాల్ అన్నారు. బ్రెజిల్ లో జరిగిన బ్రిక్స్

ఇంధన సమావేశంలో భారత ప్రతినిధి బృందానికి నాయకత్వం వహిస్తూ... ఆయన భారతదేశ క్లీన్ ఎనర్జీ విజయాలను వివరించారు. విద్యుత్ ఉత్పత్తిని పునరుత్పాధక ఇంధనాన్ని పెంచడం, గ్రీన్ హైడ్రోజన్ ను అభివృద్ధి చేయడం, ఇంధన లభ్యతను మెరుగుపరచడంలో భారత్ దశాబ్ద కాలంగా చెప్పుకోదగిన పురోగతి సాధించిందని మంత్రి అన్నారు. ఆర్థిక స్థిరత్వం, స్థిరమైన అభివృద్ధి సాధించడానికి సభ్య దేశాల మధ్య పటిష్టమైన సహకారం ఎంతైనా అవసరమని మనోహర్ లాల్ పునరుద్ఘాటించారు.

**సౌండ్ బైట్ ... మనోహర్ లాల్**

**NSD**

## VP - GOA VISIT

ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కడ్ ఈరోజు నుండి మూడు రోజుల పాటు గోవా పర్యటన చేపడతారు. ఈ పర్యటనలో, ధన్కడ్ రేపు మోర్ముగావ్ ఓడరేవును సందర్శించి ఓడరేవు కొత్త ప్రాజెక్టులను ప్రారంభించి దేశానికి అంకితం చేస్తారు. మోర్ముగావ్ ఓడరేవు అథారిటీ సీనియర్ అధికారులు , సిబ్బందితో సంభాషిస్తారు. అలాగే ఓడరేవులో కోస్ట్ గార్డ్ నౌకలో ఇండియన్ కోస్ట్ గార్డ్ సీనియర్ అధికారులతో కూడా ముచ్చటిస్తారు. ఎల్లుండి, ధన్కడ్ ఐసిఎఆర్-సెంట్రల్ కోస్టల్ వ్యవసాయ పరిశోధనా ఇన్స్టిట్యూట్ ను సందర్శించి అధ్యాపకులు, శాస్త్రవేత్తలతో సంభాషిస్తారు. అనంతరం, రాజ్ భవన్ కు చేరుకుని ఆయుర్వేదం, శస్త్రచికిత్సకు విశిష్ట కృషి చేసిన ప్రాచీన వైద్య నిపుణులు చరక, సుశ్రుత విగ్రహాలను ప్రారంభిస్తారు.

**NSD**

### PM - BEGUMPET RAILWAY STATION

దేశ వ్యాప్తంగా 103 అమృత్ భారత్ రైల్వే స్టేషన్ల ప్రారంభోత్సవంలో భాగంగా పునరుద్ధరించిన బేగంపేట్ రైల్వే స్టేషన్ ను ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఎల్లుండి గురువారం వర్చువల్ గా

ప్రారంభిస్తారు. అలాగే తెలంగాణలోని కరీంనగర్, వరంగల్ రైల్వే స్టేషన్లను కూడా ప్రారంభిస్తారు. అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద బేగంపేట్ రైల్వే స్టేషన్ ను 26 కోట్ల 55 లక్షల రూపాయల అంచనా వ్యయంతో ఆధునీకరించారు. ఇందులో భాగంగా - ఎక్సలేటర్లు, లిఫ్ట్ లు, విశాలమైన వేయిటింగ్ హాల్స్, ఆధునిక టాయిలెట్లు, వికలాంగ ప్రయాణికుల కోసం ప్రత్యేక సౌకర్యాలు ఉన్నాయి.

**NSD**

**IMD**

రానున్న రెండు రోజుల్లో కర్ణాటకలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఆ రాష్ట్రంలో ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. కర్ణాటక, దాని పరిసర ప్రాంతాలు, తమిళనాడు, కొంకణ్, గోవా, మహారాష్ట్రల్లో రాబోయే 3 రోజుల్లో భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయని IMD రెడ్ అలర్ట్ జారీ చేసింది. రే పటి నుండి ముంబైలో కూడా మోస్తరు నుండి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ సీనియర్ శాస్త్రవేత్త RK జెనామణి మీడియాకు తెలిపారు. ఇలా ఉండగా, జార్కండ్ లోని వివిధ ప్రాంతాలలో భారీ వర్షాల కారణంగా ఆరుగురు మరణించారు.

**సౌండ్ బైట్ ... RK జెనామణి**

**NSD**

## RAJADURAI DP-II 20.05.2025

## SC - WAQF PLEAS

The Supreme Court will today hear petitions challenging the constitutional validity of the Waqf (Amendment) Act, 2025. A bench comprising Chief Justice B. R. Gavai and Justice Augustine George Masih had earlier postponed the hearing from May 15 to May 20. The court is expected to consider interim directions on three key issues — including the power to denotify properties declared as waqf by courts, waqf-by-user and waqf-by-deed. The second issue raised by the petitioners relates to the composition of State Waqf Boards and the Central Waqf Council. They argue that, apart from ex-officio members, only Muslims should be allowed to serve on these bodies. The third issue challenges a provision which states that a property will not be treated as waqf if, after an inquiry, the

District Collector finds it to be government land. During the last hearing, the Chief Justice clarified that the court would not entertain challenges to the original Waqf Act of 1995 in petitions that specifically target the 2025 amendments.

**<><><> VISHNU/PTI/1132 HRS**

**BS DP-I 20.05.2025**

**MISRI-DELEGATION**

Foreign Secretary Vikram Misri will brief a delegation of Members of Parliament in Parliament today ahead of diplomatic outreach on Operation Sindoor. Earlier, the government had announced to send multi-party delegations to various countries to present India’s firm stand against Pakistan-sponsored terrorism in the wake of Operation Sindoor.

Seven such delegations are scheduled to visit key partner countries, including members of the UN Security Council, later this month. These delegations will comprise Members of Parliament from different political parties, prominent political figures, and distinguished diplomats.

The delegations will be led by Congress MP Shashi Tharoor, BJP MP Ravi Shankar Prasad, JDU MP Sanjay Kumar Jha, BJP MP Baijayant Panda, DMK MP Kanimozhi Karunanidhi, NCP MP Supriya Sule, and Shiv Sena MP Shrikant Eknath Shinde.

These teams will project India’s national consensus and resolute approach to combating terrorism in all its forms and manifestations. They will carry India’s strong message of zero tolerance against terrorism to the international community.

**<><>BHUPENDRA/1035**

**SHUKLA MP-II 20.05.2025**

**PIYUSH GOYAL-US**

Commerce and Industry Minister Piyush Goyal has said that he has a good discussions with his US counterpart Howard William Lutnick towards expediting the first tranche of India-US Bilateral Trade Agreement. The talks come against the backdrop of both countries exploring the possibility of an interim trade arrangement in goods ahead of finalising the first phase of the trade agreement by October this year. Mr Goyal is leading the team of senior Indian officials to Washington for discussions, from May 17, with

their US counterparts on the Trade Agreement.
**SANJEEV/0704**
**SHUKLA MP-I 20.05.2025**
**SHIVRAJ ICAR CONFERENCE**

Agriculture and Farmers’ Welfare Minister Shivraj Singh Chouhan will inaugurate the Annual Conference of Vice-Chancellors of Agricultural Universities and Directors of ICAR Institutes in New Delhi today. The theme of the conference is 'Convergence for Action: Shaping Agricultural Research, Education and Extension for Viksit Bharat at 2047.' During the event, Mr Chouhan will also chair a high-level panel on reimagining the National Agricultural Research System (NARS) for India’s long-term development.

The Agriculture and Farmers' Welfare Ministry, in a statement said, the event will bring together key policymakers, thought leaders, and academic experts to deliberate on strategic reforms needed to strengthen the country's agricultural innovation ecosystem. The event will also be attended by Fisheries, Animal Husbandry and Dairying Minister Rajiv Ranjan Singh and Minister of State for Agriculture and Farmers’ Welfare Bhagirath Choudhary.
**CB/BHANU/0428**

**RAJADURAI DP-I 20-05-2025**
**FUR REV:MANOHAR LAL-BRICS**

Union Power Minister Manohar Lal underscored energy security as one of the most pressing global challenges of our time. Leading India’s delegation to the BRICS Energy Ministers’ Meeting in Brazil, the Minister showcased India’s clean energy achievements.He highlighted India's decade-long progress in expanding power generation, boosting renewable energy, advancing green hydrogen, and improving energy access. The minister stressed the need for deeper cooperation among member nations to ensure economic stability and sustainable development. He reaffirmed India’s commitment to energy efficiency, green hydrogen, nuclear energy, and biofuels.

**Sound-bite // Manohar Lal:**

The meeting concluded with a joint commitment to strengthening energy security, tackling energy poverty, and supporting sustainable development.

The BRICS Ministers also called for stronger partnerships, backed open, fair, and non-discriminatory international energy markets, and encouraged the use of local currencies in energy trade.

The BRICS Ministers supported each country’s right to follow its own energy transition path. They called for more concessional financing, supported the New Development Bank’s role in sustainable energy projects, and advocated for technological neutrality with fair and transparent global norms.

This year’s theme was “Strengthening Global South Cooperation for More Inclusive and Sustainable Governance.” India to host next BRICS Energy Gathering in 2026.

**<><><>CB/PRIYA/1028HRS**

**SHUKLA:ABHISHEK MP-I 20.05.2025**
**PM - BEGUMPET RAILWAY STATION**

Prime Minister Narendra Modi will virtually inaugurate the redeveloped Begumpet railway station on Thursday, as part of inauguration of 103 Amrit Bharat stations nationwide. The Karimnagar and Warangal railway stations in Telangana will also be opened to the public.

The Begumpet railway station has been redeveloped into a modern transit hub, reflecting the rich heritage of Telangana under the Amrit Bharat Station Scheme at an estimated cost of 26 crore 55 lakh rupees. As per the South-Central Railway (SCR) officials, the facelift includes a host of passenger-friendly features like escalators, lifts, spacious waiting halls, modern toilets, and dedicated facilities for differently-abled commuters. Telangana’s State bird, the Indian Roller, has been installed as a symbolic centrepiece. SCR Chief Public Relations Officer, A Sridhar, said the station now boasts illuminated lighting, landscaped greenery, water features, and marked signage, which have been designed to enhance the overall commuting experience. Besides, the Begumpet Railway Station will be operated entirely by women staff, from the station master to the ticket clerks and RPF constables, booking staff. A dedicated surveillance system ensures enhanced safety for female passengers.

Serving over 15 thousand passengers daily, Begumpet is known to be one of the busiest suburban stations in Hyderabad after Secunderabad,

Hyderabad and Kacheguda.

**M S LAKSHMI/HYDERABAD/ MAIL 0720**

**SHUKLA MP-I 20.05.2025**

**VP - GOA VISIT**

Vice-President Jagdeep Dhankhar will be on a three-day visit to Goa beginning today. During the visit, Mr Dhankhar will visit Mormugao Port tomorrow, where he will dedicate new projects of the Port to the country and interact with the senior officers and staff of the Mormugao Port Authority. The Vice President will also interact with senior officers of the Indian Coast Guard on board a Coast Guard vessel at the Port.

On Thursday, Mr Dhankhar will visit ICAR-Central Coastal Agricultural Research Institute where he will interact with faculty members and scientists. He will also visit Raj Bhavan, where he will commission statues of Charaka and Sushruta, commemorating their distinguished contributions to Ayurveda and Surgery respectively.

CB/**BHANU/0430**

**IMD**

The India Meteorological Department has issued an orange alert warning for Karnataka to predict very heavy to extremely heavy rainfall during the next two day. IMD has also issued a red alert warning for Karnataka and adjoining during the next 3 days. Talking to media, Senior Scientist in IMD, RK Jenamani said that Mumbai will also receive moderate to heavy rainfall from tomorrow. Meanwhile, six people have died in different parts of Jharkhand due to heavy rains, thunderstorms, and lightning. Three deaths were reported from Meral village in Garhwa district, two from Ramgarh district, and one from Hazaribagh district.